
తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, మార్చి 07, 2025 | సంపుటి-1 సంచిక-86 పేజీలు - 07
The Largest Readers Local Digital Daily



# అజ్ఞానులు 28,000!

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో భట్టబయలు

- పట్టభద్రుల పరువు తీస్తున్న వైనం
- అవగాహన లోపమే ప్రధాన కారణమా ?
- కలవరపెడుతున్న పట్టభద్రుల వ్యవహార శైలి
- చివరి వరకు టెన్షన్ పుట్టించిన కౌంటింగ్
- గెలుపు-ఓటమిలను నిర్దేశించిన చెల్లని ఓట్లు



మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్యమైన పరిణామం చోటు చేసుకుంది. ఈ ఎన్నికలు పూర్తిగా పట్టభద్రులకు సంబంధించినవి కావడంతో చదువుకున్న మేధావివర్గం మాత్రమే ఓటర్లుగా ఉంటారు. అయితే ఈ ఎన్నికల్లో మునుపెన్నడూ జరగని విధంగా 11.01 శాతంతో 28వేల ఓట్లు చెల్లని ఓట్లు నమోదు కావడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ ఓట్లతో కలుపుకొని 2,52,000 ఓట్లు ఉండగా, 2,24,000 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. దీంతో 28,000 ఓట్లు చెల్లనివిగా నమోదు కావడం విశేషం. దీంతో ఈ ఎన్నికల్లో పట్టభద్రులు చదువుకున్న అజ్ఞానులుగా మిగిలారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవేళ పట్టభద్రులకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించడంలో అధికారులు, అభ్యర్థి వర్గాలు విఫలం చెందారా అనేది అర్థం కావడం లేదు. కాగా కొన్ని ఓట్లలో ప్రాధాన్యత నంబరు వేయకుండా సింబల్స్, పేర్లు రాయడం వెనుక వారు నిజమైన పట్టభద్రులేనా లేక కొనితెచ్చుకున్న సర్టిఫికెట్ల పట్టభద్రులా అనే అనుమానం కలుగుతోంది.

వివరాలు 3లో

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# ఢిల్లీకి జగ్గారెడ్డి!

## రాహుల్ గాంధీని కలవడానికి వెళ్ళిన నేత



- ఎమ్మెల్సీ టికెట్టు అడగడం లేదంటున్న జగ్గన్న
- గతంలో రాహుల్ గాంధీ సభపై చర్చించడానికే...
- పార్టీ వర్గాల్లో సర్వత్రా చర్చ

2



# పచ్చని అడవులు అగ్నికి ఆహుతి

- అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం..
- బర్దిపూర్, ఎల్గోయి ప్రాంతాలలో కార్చిచ్చు
- హరితహారం, అటవీ ప్రాంతంలోని చెట్లు కాలి బూడిద

3

# మహిళా డ్రైవర్లకు మంచి భవిష్యత్తు

- డ్రైవింగ్ నేర్చుకోవడం వల్ల ఉపాధి
- మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది
- డ్రైవింగ్ శిక్షణ నేర్చుకుంటే స్వయం ఉపాధి పథకాల ద్వారా రుణాలు
- మహిళలు క్యాబ్ డ్రైవర్లుగా ఉంటే మహిళా ప్రయాణీకుల భద్రత
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

6



# తెరమీదికి మళ్ళీ రాములమ్మ!

2



## ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చక్రం తిప్పనున్న కాంగ్రెస్

- ఇప్పటికే టీచర్స్, పట్టభద్రుల స్థానాలను కోల్పోయిన పార్టీ
- విజయశాంతిని కలిసిన మీనాక్షి నటరాజన్ ?
- ఎమ్మెల్సీతో పాటు మంత్రి పదవి ఖాయమా ?
- రాములమ్మ రీ ఎంట్రీతో చక్రం తిప్పనున్నారా ?
- బీజేపీ దూకుడుకు కళ్ళెం వేయడానికి యత్నం ?

మెదక్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, క్యాంపెయిన్ స్టార్ విజయశాంతి అలియాస్ రాములమ్మ మళ్ళీ ఆరంగేట్రం చేయనున్నారా అంటే అవుననే సంకేతాలు అందుతున్నాయి.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచార బాధ్యతలు స్వీకరించి అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన విజయశాంతి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టాక పార్టీ కార్యకలాపాలకు దూరంగానే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన జాతీయ పెద్దల అండదండలు మెండుగా ఉన్న విజయశాంతికి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడితే మంత్రి పదవి ఇస్తారని ఆశించారు. అదే హామీతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో ప్రత్యక్షంగా ఆమె పోటీలో ఉండకపోవడం, ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచినా విజయశాంతికి అధిష్టానం నుంచి ఎలాంటి సంకేతాలు రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాములమ్మ గుడ్ బై చెప్పినట్లేనని భావించారు. ఈ నేపథ్యంలోనే విజయశాంతి అలకబూనినట్లు సమాచారం. కానీ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా మళ్ళీ రాములమ్మకు అధిష్టానం నుండి పిలుపువచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



# సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తం

- ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి
- అందుకోసం విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు భేష్
- గ్రామాల్లో లో వోల్టేజీ సమస్య లేకుండా చూడాలి
- జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

4






- ఇప్పటికే టీచర్స్, పట్టభద్రుల స్థానాలను కోల్పోయిన పార్టీ
- విజయశాంతిని కలిసిన మీనాక్షి నటరాజన్?
- ఎమ్మెల్సీతో పాటు మంత్రి పదవి ఖాయమా ?
- రాములమ్మ రీ ఎంట్రీతో చక్రం తిప్పనున్నారా ?
- బీజేపీ దూకుడుకు కళ్ళెం వేయడానికి యత్నం ?

# తెరమీదికి మళ్ళీ రాములమ్మ!

## ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చక్రం తిప్పనున్న కాంగ్రెస్

**(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) :** మెదక్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, క్యాంపెయిన్ స్టార్ విజయశాంతి అలియాస్ రాములమ్మ మళ్ళీ ఆరంగేట్రం చేయనున్నారా అంటే అవుననే సంకేతాలు అందుతున్నాయి.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచార బాధ్యతలు స్వీకరించి అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన విజయశాంతి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టాక పార్టీ కార్యకలాపాలకు దూరంగానే ఉన్నారు. బీజేపీలో కీలకమైన వ్యక్తిగా పనిచేసిన రాములమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన జాతీయ పెద్దల అండదండలు మెండుగా ఉన్న విజయశాంతికి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడితే మంత్రి పదవి ఇస్తారని ఆశించారు. అదే హామీతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో ప్రత్యక్షంగా ఆమె పోటీలో ఉండకపోవడం, ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచినా విజయశాంతికి అధిష్టానం నుంచి ఎలాంటి సంకేతాలు రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాములమ్మ గుడ్ బై చెప్పినట్లేనని భావించారు. ఈ నేపథ్యంలోనే విజయశాంతి అలకబూనినట్లు సమాచారం. కానీ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా మళ్ళీ రాములమ్మకు అధిష్టానం నుండి పిలుపువచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయి కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి చెందడం, బీజేపీ హవా కొనసాగుతుండడంతో కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచనలో పడింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందోనని పార్టీ వర్గీయులు భావిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర పార్టీ ఇంచార్జి బాధ్యతల నుండి దీపాదాస్ మున్షీని తప్పించి డైనమింగ్ లీడర్‌గా పేరున్న మీనాక్షి నటరాజన్‌కు బాధ్యతలు అప్పగించారు. మీనాక్షి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పార్టీలో దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. క్రమశిక్షణ ఉల్లంఘించిన నాయకులపై వేటు వేస్తామని హెచ్చరిస్తూ పార్టీని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.


### రాములమ్మను కలిసిన మీనాక్షి నటరాజన్

గత కొంతకాలంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న విజయశాంతికి అధిష్టానం ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు పావులు కదుపుతున్నట్లు తెలిసింది. అందులో భాగంగానే రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ స్వయంగా విజయశాంతి ఇంటికి వెళ్ళి చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్యే కోటా కింద పార్టీ తరపున ఎమ్మెల్సీ పదవి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన మీనాక్షి నటరాజన్ విజయశాంతితో భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. రాములమ్మకు పార్టీలో పదవి అంటగడితే రానున్న రోజుల్లో మరింత బలోపేతం కావడమే కాకుండా రానున్న లోకల్ బాడీ, మున్సిపల్, కార్పోరేషన్ స్థానాలను కైవసం చేసుకోవచ్చని భావిస్తున్నట్లు తెలిసింది. ఏదిఏమైనా మళ్ళీ రాములమ్మను యాక్టివ్ రాజకీయాలకు సిద్ధం చేసేలా కాంగ్రెస్ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. విజయశాంతి మళ్ళీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తే బీజేపీ దూకుడుకు కళ్ళెం వేయవచ్చని అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా మళ్ళీ రాములమ్మ ప్రస్తావన వెలుగులోకి వస్తుండడంతో ఆమె అభిమానులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఢిల్లీకి జగ్గారెడ్డి!

## రాహుల్ గాంధీని కలవడానికి వెళ్ళిన నేత

- ఎమ్మెల్సీ టికెట్టు అడగడం లేదంటున్న జగ్గన్న
- గతంలో రాహుల్ గాంధీ సభపై చర్చించడానికే...
- పార్టీ వర్గాల్లో సర్వత్రా చర్చ






**(ప్రత్యేక ప్రతినిధి - సిరి న్యూస్)** కాంగ్రెస్ పార్టీలో ఫైర్ బ్రాండ్ గా ఉన్న జగ్గారెడ్డి ఢిల్లీ బాటపట్టారు. ఓవైపు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో ప్రక్షాళన చేపడుతుండగా జగ్గారెడ్డి ఢిల్లీ టూరు ఆసక్తిని రేపుతోంది. ఇటీవలీగా జగ్గారెడ్డి ఎమ్మెల్సీ టికెట్టును ఆశిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే అది నిజం కాదని..తాను ఎమ్మెల్సీ టికెట్ రేసులో లేనని జగ్గారెడ్డి స్పష్టం చేస్తున్నారు. అయినప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల వాతావరణం నెలకొన్న ఈ సమయంలో జగ్గారెడ్డి అధిష్టాన పెద్దలను కలిసేందుకు వెళ్ళడంలో ఆంతర్యమేమిటని పలువురు అంతర్మథనానికి గురవుతున్నారు. తనకు అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని, దురదృష్టవశాత్తు ఓటమి చెందానని అంతమాత్రాన ఎమ్మెల్సీ టికెట్టు కోరుకోవడం లేదని స్పష్టం చేస్తున్నారు. అయితే జగ్గారెడ్డి ఢిల్లీ టూర్ ఎందుకు వెళ్ళినట్లు అనేది స్పష్టత లభించడం లేదు. కేవలం తాను సంగారెడ్డిలో రాహుల్ గాంధీ సభ ఏర్పాటుకు ఎంతగా కష్టపడ్డానో వివరించడానికే వెళ్తున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. ఆరు నెలలుగా రాహుల్ గాంధీని కలవడానికి ప్రయత్నించాను తప్ప ఎమ్మెల్సీ టికెట్ కోరడం లేదన్నారు. అయితే గతంలో నిర్వహించిన సభ గురించి చెప్పడానికి ఏముంటుందని ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల వేడి ఉన్నందునే తనకు అవకాశం కల్పించాలని కోరడానికే వెళ్లినట్లు పలువురు పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు. ఎవరి వాదన ఎలావున్నా జగ్గారెడ్డి ఢిల్లీ టూరు మాత్రం చర్చనీయాంశంగా మారింది.




# అజ్ఞానులు 28,000!



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో భట్టబయలు

- పట్టభద్రుల పరువు తీస్తున్న వైనం
- అవగాహన లోపమే ప్రధాన కారణమా ?
- కలవరపెడుతున్న పట్టభద్రుల వ్యవహార శైలి
- చివరి వరకు టెన్షన్ పుట్టించిన కౌంటింగ్
- గెలుపు-ఓటమిలను నిర్దేశించిన చెల్లని ఓట్లు

### చెల్లని ఓట్లే ఫలితాన్ని నిర్దేశించాయా ?

**ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో దాదాపుగా 28వేల ఓట్లు చెల్లుబాటు కాలేదు. దీంతో మొదటి ప్రాధాన్యత ఓట్లలో ముగ్గురు ప్రధాన అభ్యర్థులు నువ్వా నేనా అంటూ ఓట్లు నమోదు అయ్యాయి. ఒకవేళ చెల్లుబాటు కాని ఓట్లు ఎవరికైనా పడివుంటే మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే విజయావకాశాలు వెల్లడయ్యేదని భావిస్తున్నారు. అసలు 28వేల ఓట్లు చెల్లుబాటు కాకపోవడం వెనుక పట్టభద్రులకు అవగాహన లోపమే కారణమని తెలుస్తోంది.**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్):
మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్యామైన పరిణామం చోటు చేసుకుంది. ఈ ఎన్నికలు పూర్తిగా పట్టభద్రు లకు సంబంధించినవి కావడంతో చదువుకున్న మేధావివర్గం మాత్రమే ఓటర్లుగా ఉంటారు. అయితే ఈ ఎన్నికల్లో మునుపెన్నడూ జరగని విధంగా 11.01 శాతంతో 28వేల ఓట్లు చెల్లని ఓట్లు నమోదు కావడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ ఓట్లతో కలుపుకొని 2,52,000 ఓట్లు ఉండగా, 2,24,000 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. దీంతో 28,000 ఓట్లు చెల్లనివిగా నమోదు కావడం విశేషం. దీంతో ఈ ఎన్నికల్లో పట్టభద్రులు చదువుకున్న అజ్ఞానులుగా మిగిలారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవేళ పట్టభద్రులకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించడంలో అధికారులు, అభ్యర్థి వర్గాలు విఫలం చెందారా అనేది అర్థం కావడం లేదు. కాగా కొన్ని ఓట్లలో ప్రాధాన్యత నంబరు వేయకుండా సింబల్స్, పేర్లు రాయడం వెనుక వారు నిజమైన పట్టభద్రులేనా లేక కొనితెచ్చుకున్న సర్టిఫికెట్ల పట్టభద్రులా అనే అనుమానం కలుగుతోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో 56 మంది అభ్యర్థులు పోటీపడినా ప్రధానంగా బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డి, బీఎస్పీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ విస్తృతంగా ప్రచారం చేశారు. అందుకు అనుగుణంగానే ముగ్గురికి పోటాపోటీగా ఓట్లు వచ్చాయి. పోస్టల్ ఓట్లతో కలిపి మొత్తం 2,52,000 ఓట్లు పోలవగా అందులో 28వేల ఓట్లు చెల్లని ఓట్లుగా నమోదయ్యాయి. మిగిలిన 2,24,000 ఓట్లలో సగం ఓట్లు అంటే 1,12,000 ఓట్లను విన్నింగ్ కోటా ఓట్లుగా నిర్ధారించారు. పోటీలో ఒక్కో అభ్యర్థి కోటా ఓట్లను సాధించే పరిస్థితి లేకపోవడంతో తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను ఎలిమినేషన్ చేస్తూ రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేల్చారు.

### రెండో ప్రాధాన్యతలో బీజేపీ హవా...

నిర్ధారిత కోటా ఓట్ల కోసం అభ్యర్థుల ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టగా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఆధిక్యం చూపారు. తొలుత 53 మందిని ఎలిమినేషన్ చేసి రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించగా బీజేపీ అభ్యర్థికి 78,635 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 73,644 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి హరికృష్ణకు 63,972 ఓట్లు పోలయ్యాయి. అయినప్పటికీ అభ్యర్థి గెలుపు నిర్ధారించక పోవడంతో మూడో స్థానంలో ఉన్న హరికృష్ణను ఎలిమినేట్ చేశారు. అతనికి వచ్చిన రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. దీంతో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొనగా బీజేపీ అభ్యర్థికి 98,637 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 93,531 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్‌పై బీజేపీ అభ్యర్థి 5,106 ఓట్ల మెజార్టీతో గెలుపొందరు. అయితే బీఎస్పీ అభ్యర్థికి పోలైన ఓట్లలో చాలామంది రెండో ప్రాధాన్యత ఓట్లు బీజేపీకి వేయడంతో కమలం పార్టీకే విజయం దక్కింది.



### రెండో ప్రాధాన్యతలో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకేనా ?

**ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బరిలో లేకపోవడంతో బీఆర్ఎస్ మద్దతు ఎవరికుంటుందోనన్న ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో పరోక్షంగా బీఎస్పీ అభ్యర్థి హరికృష్ణకు పోలైన మొదటి ప్రాధాన్యత ఓట్లలో బీఆర్ఎస్ మద్దతుదారులు వేసివుంటారని ప్రచారం సాగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసిన వారు రెండో ప్రాధాన్యత ఓట్లు మాత్రం బీజేపీకి వేయడం జరిగిందని స్పష్టమవుతోంది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థికి పరాభవం తప్పలేదని తెలుస్తోంది.**

# పచ్చని అడవులు అగ్నికి ఆహుతి





**ఝరాసంగం మార్చి 6 (సిరి న్యూస్) :** పచ్చని అడవులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. వేసవిలో కార్చి చ్చు ఏర్పడకుండా అటవీ శాఖ అధికారులు గ్రామీణులకు అవగాహన కల్పించాలి. కానీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో విలువైన అడవులు, చెట్లు కాలిపోతున్నాయి. అడివి అధికారులు నిర్లక్ష్యం కారణంగా గురువారం ఝరాసంగం మండల పరిధిలోని బర్దిపూర్, ఎల్గోయి ప్రాంతాలలో కార్చిచ్చు ఏర్పడి హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలతో పాటు, అటవీ ప్రాంతంలోని పెద్ద పెద్ద చెట్లు కాలి బూడిద అయిపోతున్నాయి. పచ్చని అడవుల్లో మం టలు ఎగిసిపడడంతో అటవీ ప్రాంతంలోని జంతువులు జింకలు, నెమళ్లు, కుందేళ్లతో పాటు అనేక రకాల జీవులు ప్రమాదం బారిన పడుతున్నాయి. చెలరేగిన మంటలను తట్టుకోలేక కొండెంగలు, నెమళ్లు,జింకలు అడవులను విడిచి గ్రామాలలోకి వస్తున్నాయి. ప్రతి ఏటా ఎండాకాలంలో అడవులు తగలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అటవీ శాఖ (ఫారెస్ట్ డిపార్ట్మెంట్) అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని మంటలు వ్యాపించకుండా జాగ్రత్త తీసుకోవాలని పక్షులు జంతువుల ప్రేమికులు కోరుతున్నారు.

# వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి

- అందుకోసం విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు భేష్
- గ్రామాల్లో లో వోల్టేజీ సమస్య లేకుండా చూడాలి
- జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మిన్పూర్ సబ్ స్టేషన్ పరిశీలన
- విద్యుత్ సరఫరాపై కుర్తివాడ గ్రామస్తులను అడిగి తెలుసుకున్న కలెక్టర్





పాపన్నపేట, మార్చి 06 సిరిన్యూస్

**మెదక్ జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు హర్షనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుగురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో మిన్పూర్ 220/132 కెవి సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ ఎస్.ఈ. శంకర్ సంబంధిత విద్యుత్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రానున్న వేసవిలో డిమాండ్ కు అణుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు సరఫరా వ్యవస్థను మెరుగుపరచ డంలో విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధిస్తున్నాయని కితాబు పలికారు పాపన్నపేట మండలం మిన్పూర్ 220/132 కె వి సబ్టేషన్ ద్వారా జిల్లాలో 33/11 కె వి, 18 సబ్ స్టేషన్లకు నిరంతరా యంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని సూచిం చారు.విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవసాయ రైతుల అభిప్రాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.లో వోల్టేజీ సమస్య లేకుండా గ్రామా ల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చూడాల న్నారు. గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . సాను కూల స్పందనతో కలెక్టర్సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్శాఖ అధికారులు, సిబ్బందివిధుల్లో అల సత్వం వహించ కూడదని సూచించారు.విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులువస్తే తక్షణమే పరిష్కరించాల న్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ను అందించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టు కొని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియో గదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలి సే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ బాషా, సబ్ డివిజనల్ ఏ.ఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో సుధాకర్

ఝరాసంగం, మార్చి6 సిరి న్యూస్:



ఉపాధి హామీ పనులను కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సుధాకర్ సూచించారు. గురువారం మండల పరిధిలోని మాచనూర్ గ్రామ శివారులో చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి అక్కడ కూలీలకు కల్పిస్తున్న మౌళిక వసతులపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయాలని సూచించారు.ఎండలు పెరిగిపోవడంతో రైతులు ఉదయం సమయంలోనే పనులు పూర్తి చేసుకొని ఇంటికి చేరుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో తాగునీరు తప్పకుండా తీసుకెళ్లాలని తెలిపారు. నర్సరీలో మొక్కల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవా లని పంచాయతీ కార్యదర్శి కి ఫీల్డ్ అసిస్టెంట్ మొగులయ్య కు సూచించారు.

## వార్షికోత్సవానికి సిద్ధమవుతున్న ఈ తక్షిల పాఠశాల

నారాయణఖేడ్, మార్చి 6 (సిరి న్యూస్):



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణ పరిధిలో ఈ తక్షిల పాఠశాల 3వ వార్షికోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా ఈ తక్షిల పాఠశాల ప్రిన్సిపల్ శరత్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలుగులోనికి తేవడానికె ఈ తక్షి వార్షికోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రోగ్రాంలో విద్యార్థులు వారి వారి టాలెంట్ ఏందో చూయించుకునే అవకాశం కల్పించ డం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ,వారి తల్లిదండ్రులను ఈ ప్రోగ్రాంకు తప్పకుండా తీసుకురావాలని ఆయన కోరారు.

## ఘనంగా భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్ట

పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్

నారాయణఖేడ్ మార్చి 6 (సిరి న్యూస్):



నారాయణఖేడ్ పరిధిలోని వెంకటాపూర్ ఎక్స్ రోడ్లో భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భక్త మార్కండేయుని జీవిత చరిత్ర పట్టుదల ప్రతి భక్తుడికి ఆదర్శప్రాయం అని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల భావజాలాన్ని పెంచుతాయని తెలిపారు.కార్యక్రమానికి నమ్లిమెట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బిజెపి విజయోత్సవ సంబరాలు



**చిలిపిచేడ్ మార్చి 6 సిరి న్యూస్**

చిలిపిచేడ్మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మల్కనీ నగేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు విజయోత్సవాలు నిర్వహించారు. ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ నియోజకవర్గానికి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ ఘనవిజయం సాధించిన సందర్భంగా చిలిపిచేడ్ మండలంలో పార్టీ శ్రేణులు టపాకాయలు కాలుస్తూ మితాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అధ్యక్షుడు నగేష్ మాట్లాడుతూ అధికార పార్టీ అయినా కాంగ్రెస్‌కు ఈ విజయం ఒక చెంపపెట్టు లాంటిదని ఇప్పటికైనా ఆదమరిచి నిద్రపోయే వ్యవస్థను మానుకొని ఇచ్చిన వాగ్దానాలను ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని లేదంటే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు గట్టి ఎదురు దెబ్బలా బిజెపి విజయకేతనం ఎగరవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తర భారత దేశంలోని రాష్ట్రాలన్నింటిలోనూ బిజెపి ఏ విధంగా పుంజుకుందో అదే విధంగా నేడు తెలంగాణలోనూ పుంజుకుంటుందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపొందడం ఖాయమని అన్నారు ఈకార్యక్రమంలో బిజెపి పార్టీ మండలమాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోబిజెపి మండల మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మండల్ కార్యదర్శి మహేష్, మండల బీజేవైఎం అధ్యక్షులు శంకర్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు అశోక్, సిద్ది రాములు, మహిపాల్, శేఖర్, రాజా గౌడ్, బిక్షపతి, పెంటే నాయక్, మాజీ అధ్యక్షులు యాదగిరి కుమార్, యాదగిరి, బాబి, బీరప్ప, శేఖర్, రమేష్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ శ్రేణుల విజయోత్సవాలు

**శివంపేట్, మార్చి 6 (సిరి న్యూస్):**



కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ అభ్యర్థులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా గురువారం శివంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండల్ రావు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ అశోక్ సాదుల మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా గల్లీ నుంచి ఢిల్లీ వరకు భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన కాషాయం జెండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ సర్పంచులు ఆంజనేయులు చారి, గోప్యా నాయక్, దుబ్బ శేఖర్, బిజేవైయం అధ్యక్షుడు భాస్కర్, కుమార్ గౌడ్, షాబర్తి గిరి, ప్రభు, సురేష్, యస్.టి మోర్చా మండల అధ్యక్షులు భాస్కర్, సుధాకర్, నాగరాజు, రత్నకర్, క్రిష్ట, సంజీవులు, రమేష్, ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

## టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన పరంజ్యోతి

**చేగుంట, మార్చి 6 సిరి న్యూస్:**



మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో మక్క రాజుపేట రోడ్‌లో గల నూతన శ్రీ భవాని టిఫిన్ సెంటర్‌నుసంఘసేవకుడు అయిత పరం జ్యోతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోమ కిషన్, అయిత రఘుంరాములు, స్టాలిన్ నర్సింలు, నాగార్జున, కమ్మరి వెంకటేష్, సోమరాజు, సంద్రగు నరసింపలు, కాశ బోయిన మహేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**శివంపేట, మార్చి 6 సిరి న్యూస్:**



శివంపేట్ మండలం గుండ్లపల్లి గ్రామం కు చెందిన ఉప్పు నూతుల రామ గౌడ్ అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి రామ్‌గౌడ్ కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షఫీయోద్దీన్ , గౌరై సత్య నారాయణ రెడ్డి , ఎలకంటి వినోద్ ఉప్పు నూతులు దత్తు గౌడ్, తా ల కృష్ణ గౌడ్, ఉప్పు నూతుల శివ కుమార్ గౌడ్,గడ్డం సతీష్,మోహిన్ యొద్దీన్ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య , బాదారి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పు నూతులసత్య నారాయణ గౌడ్ , ఎల్కంటి లక్సయ్య , వత్తూరు సత్య నారాయణ పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక సహాయం

**చేగుంట, మార్చి 07 సిరి న్యూస్**



చేగుంట పట్టణానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వధువు పుల్ల బోయిన ఎల్లం, అనితల కూతురు ప్రవల్లిక వివాహానికి పట్టణానికి చెందిన దాత సంద్రుగు శ్రీకాంత్ క్వింటల్ బియ్యాన్ని ,ఆర్థిక సహాయం అదిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ గ్రా మంలో అయినా ఆడపిల్ల ఉంటే వారికి పుస్తె, మె ట్టెలు, బియ్యం నగదు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో సంద్రుగు రాజు, తిరుపతి, ప్రశాంత్, సాయికుమార్, శ్రీమాన్, ప్రవీణ్, నవీన్ పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

**పటాన్ చెరువు, మార్చి 6 సిరి న్యూస్ :**



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పట్టణ పరిధిలోని వికాస్ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆయనకు మరింత మెరుగైన వైద్యం అందించాలని 80 వేల రూపాయల ఎల్ఓసి పత్రాలను పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కుటుంబాలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. వికాస్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజన్న స్వామికి ఎంపీ, మాజీమంత్రి ప్రత్యేక పూజలు

**ఝరాసంగం, మార్చి 6 సిరి న్యూస్ :**



సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం బడంపేట రాజన్నస్వామిని ఎంపి సురేష్ కుమార్ షేట్కర్,మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి , హన్మంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి , మహ్మద్ మక్సుద్ అహ్మద్,జహిరాబాద్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, శుక్లా వర్ధన్ రెడ్డి ,మాజీ వైస్ యంపిపి శాఖీర్ అలీ , ఐన్టియుసి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్ ,నాయకులు దయానంద్ పటేల్ , ప్రభాకర్,శ్రీపాల్ , గోపాల్ ,అరుణ్ కుమార్, సుధీర్ ,మండల నాయకులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజలు

**శివంపేట్ మార్చి 6 (సిరి న్యూస్)**



శివంపేట్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం లో నిర్మాణం అవుతున్న శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం ,శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో గాయత్రి సహిత, మన్య సూక్త సహిత శ్రీ దత్త హెూమము శ్రీ సాయినాథ హెూమము నిర్వహించబడుతుందని శుక్రవారం శ్రీగురు పీఠంఫౌండర్ అండ్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది ప్రముఖ సంఘ సేవకులు పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. వంశీకృష్ణ, సతీష్ శర్మ ఆధ్వర్యంలో హవన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఉదయం 9: 30కు శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా అభిషేక అర్చన అనంతరం హవనం ప్రారంభవుతుందన్నారు.

# మహిళా డ్రైవర్లకు మంచి భవిష్యత్తు




**డ్రైవింగ్ నేర్చుకోవడం వల్ల ఉపాధి**
**మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది**
**డ్రైవింగ్ శిక్షణ నేర్చుకుంటే స్వయం ఉపాధి పథకాల ద్వారా రుణాలు**
**మహిళలు క్యాబ్ డ్రైవర్లుగా ఉంటే మహిళా ప్రయాణీకుల భద్రత**
**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**
**రెండవ విడత మహిళలకు డ్రైవింగ్ శిక్షణను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**సంగారెడ్డి, మార్చి 6 సిరి న్యూస్:**
మహిళలు డ్రైవింగ్ నేర్చుకుంటే వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో గురువారం మహిళలకు డ్రైవింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ మెట్రో నగరానికి హైటెక్ సిటీ ప్రాంతానికి దగ్గరగా ఉండటం వల్ల మహిళా డ్రైవర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. మహిళలు డ్రైవింగ్ శిక్షణలో నైపుణ్యం సాధించడం వల్ల ప్రతినెల 15 నుండి 20వేల వరకు ఆదాయం పొందే వెసులుబాటు కలుగుతుందన్నారు. డ్రైవింగ్ శిక్షణలో మంచి నైపుణ్యం సాధించాలని మహిళకు సూచించారు. మహిళ లు క్యాబ్ డ్రైవర్లుగా ఉంటే అందులో ప్రయాణించే మహిళలకు భద్రత ఉంటుందన్నారు. నైపుణ్యం తమ భర్త, కుమారుడు వాహనం నడిపిస్తే రాదని , ప్రయాణించే మహిళలు స్టీరింగ్ పట్టడం వల్ల మహిళల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అన్నారు. క్యాబ్ డ్రైవర్లకు డిమాండ్ ఉందన్నారు. సంగారెడ్డి జిల్లా హైదరాబాద్ మెట్రో నగరానికి హైటెక్ సిటీ ప్రాంతానికి దగ్గరగా ఉండటం వల్ల మహిళా క్యాబ్ డ్రైవర్లకు మంచి డిమాండ్ ఉందన్నారు. డ్రైవింగ్ శిక్షణలో నైపుణ్యం సాధించిన వారికి వివిధ క్యాబ్ సర్వీసెస్ సంస్థలతో , ఇతర ప్రైవేట్ సంస్థలు, ఫైనాన్షియల్ డిస్టిక్ లోని పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలతో మాట్లాడి వారికి అందులో ఉపాధి లభించేలా చూస్తామని తెలిపారు. మహిళా క్యాబ్ డ్రైవర్ స్వయం ఉపాధి పొందేలా జిల్లా యంత్రాంగం కృషి చేయనున్నట్లు తెలిపారు. వివిధ స్వయం ఉపాధి పథకాల ద్వారా శిక్షణ పొందిన మహిళ డ్రైవర్లకు ఇప్పించేలా కృషిచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్డిఓ జ్యోతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,అదనపు డి ఆర్ డి ఓ లు, డిపిఎంలు, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫారెస్ట్ వాచర్‌కు అండగా నిలిచిన తోటి ఉద్యోగులు

**రామయంపేట, మార్చి 6 (సిరి న్యూస్)**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఫారెస్ట్ వాచర్‌కు తోటి ఉద్యోగులు అండగా నిలిచారు. రామయంపేట మండలం కాట్రియాల తండాకు చెందిన శంకర్ నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆస్పత్రి ఖర్చులకోసం ఫారెస్ట్ సిబ్బంది రూ. 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లస్కర్ నాయక్, స్వామి, శ్రీను నాయక్, స్వామి, దుర్గ నాయక్,పాల్గొన్నారు.

## జిన్నారం మండలంలో బిజెపి సంబరాలు

**జిన్నారం, మార్చి 6 సిరి న్యూస్:**



జిన్నారం మండల కేంద్రంలో గురువారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు జగన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పారని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, దోమడుగు రమేష్, రాజిరెడ్డి, పూడూరు సుధాకర్, బొక్క బిక్షపతి, వెంకటేష్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా బిజెపిదే విజయం

**వెల్దుర్తి, మార్చి 6( సిరి న్యూస్):**



రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చిన బిజెపి దే విజయం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పడిగదాసు అన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద గురువారం కార్యకర్తలు బాణాసంచా పేల్చి, బిజెపి కార్యకర్తలకు, స్థానికులకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా బిజెపి విజయ దుందుభి మోగించడం ఖాయమని అన్నారు. ఏ ఎన్నికల వచ్చినా ఇవే ఫలితాలు పునరావృతం అయితాయన్నారు. ఈ ఫలితాలను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిజెపి జెండా ఎగరవేస్తామన్నారు. కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు అంగడిపేట్ శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు చెంది నర్సిం లు , శేఖర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బాలకిషన్, బీజేవైఎం మండల అధ్యక్షుడునవీన్ పటేల్,చందు,కెపి గణేష్, విక్రంసింగ్,నాగరాజు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తెలంగాణ బీజేపీదే

**చౌటకూర్ మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్**

**చౌటకూర్, మార్చి 6 సిరి న్యూస్ :**



పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించడంతో చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి చౌరస్తా వద్ద గురువారం బిజెపి మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి మోడీకి మద్దతుగా నినాదాలు చేశారు. బీజేపీ నాయకులు ఉత్సాహంతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలతో సంవత్సరంలోనే విసుగు చెందిన పట్టభద్రులు ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పారని, భవిష్యత్తు తెలంగాణ భారతీయ జనతా పార్టీదే అని వారు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలలో బిజెపికి ఓటు వేసి గెలిపించిన ఓటరు మహాశయులకు, గెలుపు కోసం కృషిచేసిన ఉమ్మడి పుల్కల్ చౌటకూర్ మండల కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు రాకేష్, బీజేవైఎం అధ్యక్షులు మరి మహేష్, శివకుమార్, కిషన్, మోర్చా అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి అనంతరెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**చౌటకూర్, మార్చి 6 సిరి న్యూస్:**



మండల కేంద్రమైన చౌటకూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాజుల సుభాష్ బాబు పర్యవేక్షణలో విద్యార్థులు వేషధారణతో ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతులను బోధించారు.ప్రధానోపాధ్యాయులుగా రామ్ చరణ్ ఎంఈఓ గా విజయ్ కుమార్, డీఈవోగా సంతోష్ కుమార్, ఉపాధ్యాయులుగా ఈశ్వరి, ప్రియ విధులు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈఓ ఎం బాలయ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద, శ్రీధర్, శేఖర్, శశి కుమారి, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా అన్ని సౌకర్యాలు కల్పించాలి



### ఎంఐఎం ఖేడ్ అధ్యక్షులు మోహీద్ పటేల్

**నారాయణఖేడ్ మార్చి 6 (సిరి న్యూస్):**

రంజాన్ మాసం ప్రారంభం అయినా నేపథ్యంలో ముస్లిం సోదరులు పాటించే పవిత్రమైన ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలను దృష్టిలో పెట్టుకుని నారాయణఖేడ్ మున్సిపాలిటీ లోని అన్ని మసీదుల పరిసర ప్రాంతాల్లో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి అన్ని వార్డుల్లోని వీధి లైట్లు,పారిశుధ్యం, మంచినీటి సౌకర్యం కల్పించాలని, రమజాన్ మాసంలో ముస్లిం లు ఇఫ్తార్, హలీం వంటి ఆహార పదార్థాల కోసం హెూటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ హౌస్ షాపుల్లో అధి కంగా కొనుగోలు చేస్తారు. ఈ నేపథ్యంలో, ఆహార భద్రతా నియమాలు, నిబంధనలు కఠినంగా అమలు చేయాలని ఎంఐఎం పార్టీ నారాయణఖేడ్ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ అన్నారు. గురువారం నారాయణ ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ కు ఎంఐఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో మసీదులలో మంచినీటి సరఫరా చేయా లని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, మురికి కాలు వలు శుభ్రం చేయాలని కోరారు, ముస్లిం స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు తొలగించాలని, రంజాన్ పండుగ రోజున ముస్లింలు సామూహికంగా ప్రార్థనలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు, వసతులు కల్పిం చాలనికోరారు. దీనికిసాను కూలంగా స్పందించిన కమి షనర్ తగిన సౌకర్యాలు కల్పించి, సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు.

## గిరిజన ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

**శివంపేట్ మార్చ్ 6 ( సిరి న్యూస్ )**



శివంపేట మండలం భిక్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని నాను తండాకు చెందిన తేజావత్ లక్ష్మణ్, లక్ష్మిల కూతురు పూజ వివాహానికి సంఘ సేవకులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పుస్తె, మెట్టలు అందజేశారు. పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ ఆడపడుచు వివాహా లకు నాకు తోచిన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ రాజపేట పద్మ, వెంకటేష్, మాజీ సర్పచ్ అశోక్, మాజీ వార్డు సభ్యులు పోచా గౌడ్, వంజరి కొండల్, ముయ్యడి సింహం, దర్శన్ సాధక్, మోహన్ నాయక్, సురేష్ నాయక్, కిషన్ నాయక్, బాల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ సమాచారం కొరకు ప్రత్యేక కౌంటర్

**ఐడిఏ బొల్లారం, మార్చి 06 సిరి న్యూస్:**



లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం ( ఎల్ఆర్ఎస్ ) పూర్తి సమాచారం కొరకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు హెల్ప్ డెస్క్ ద్వారా మీ యొక్క సమస్యలు పరిష్కార మార్గాలుతెలుసుకోవాలన్నారు.

## బిజెపి నాయకుల విజయోత్సవ సంబురాలు


**మనోహరాబాద్, మార్చి 6 సిరి న్యూస్:**



బిజెపి పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓట్లు వేసి ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించిన ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు అభినందనలు అని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు, కాలకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానంలో ఎమ్మెల్సీలుగా గెలిచిన కొమురయ్య, అంజిరెడ్డిల విజయంతో గురువారం మండల కేంద్రమైన మనోహరాబాద్, తూప్రాన్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంబరాలలో ఆయన పాల్గొన్నారు. నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్, తూప్రాన్ మండలాల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జానకిరామ్ గౌడ్, జిల్లా నాయకుడు నరేందర్ చారి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుమార్తె వివాహంలో చేగుంట నాయకులు

**చేగుంట మార్చి 6 సిరి న్యూస్**



దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి కుమార్తె కీర్తి – నితీష్ ల వివాహ మహెూత్సవం సందర్భంగా ఈ వివాహ మహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట నాయకులు .ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, చలపతి,అయిత రఘురాములు, వీరేశం,కాషాబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నారాయణఖేడ్ మార్చి 6 (సిరి న్యూస్):**



నారాయణఖేడ్ పట్టణంలోని వెంకటాపూర్ ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన మార్కండేయ స్వామి మందిరంలో శ్రీ భక్త మార్కండేయ ధ్వజ శిఖర ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన నారాయణఖేర్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు అనంత రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్త మార్కండేయ స్వామి వారి ఆశీస్సులు నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఎమ్మెల్యే దంప తులను ఆలయ అర్చకులు పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పెద్దలు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మార్చి 7 (సిరి న్యూస్):**



నారాయణఖేడ్ పట్టణ పరిధిలోని వెంకటాపూర్ ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.అనంతరం మాజీ ఎమ్మెల్యే కు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, పాల్గొన్నారు.